హైదరాబాద్ వార్త

వారం రోజుల్లో..

1974 కరోనా కేసులు

- వేగంగా విస్తరిస్తున్న మహమ్మారి
- మాస్కులు, భౌతిక దూరం పాటించని జనం
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న డాక్టర్లు



హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: కరోనా మళ్లీ విజృంభిస్తుంది. నెలరోజుల క్రితం వరకు కాస్త తగ్గుముఖం పట్టిన కేసుల సంఖ్య గత వారం నుంచి ఒక్కసారిగా పెరుగుతుంటంతో ఆందోళన వ్యక్తమవుతుంది. గత వారం రోజుల్లో కరోనా కేసులు 1974నమోదుకాగా ఈనెల 3న 376, కేసులు , 4న 402, 5న 365, 6న 220, 7న 193, 8న 196 ,9న 223పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గతంలో ఎండలు దంచికొట్టే టైంలోనూ కేసులు భారీగా నమోదయ్యాయి. ఇప్పుడు వర్షాలు పడు తున్నాయి. వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు తొందరగా వ్యాపిస్తున్నాయి. దగ్గు, జలుబు, జ్వరం వంటివి అటాక్ చేస్తున్నాయి. ఇలాంటి టైంలో కరోను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేకపోతే కష్టమని డాక్టర్లు అంటున్నారు. చలితీవ్రత పెరిగితే కేసులు కూడా మరిన్ని పెరగవచ్చునని హెచ్చరిస్తున్నారు. రాబోయే మూడు నెలలు చాలా కీలకమేని, గతలాక్ డౌన్ సమయాల్లో ఎలాగైతే ఉన్నామో ఇప్పుడు అలాగే ఉండాలని సూచిస్తున్నారు. అలాగే గతంలో కరోనాకు గురై అన్ని డోస్‌ల వ్యాక్సిన్ వేసు కున్న తర్వాత కూడా పలువురు మళ్లీ మహమ్మారి బారిన పడుతున్నారు. కొవిడ్ ఇన్‌ఫెక్షన్ బారిన పడి కోలుకునేవారిలో యాంటీబాడీస్ తయారై నప్పటికీ, అవి ఎంతకాలం రక్షణ కల్పిస్తాయో చెప్పడం కష్టమని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి రక్షణ చర్యలు పాటించడంలో ఏమాత్రం అలసత్వం వహించినా రీఇన్‌ఫెక్షన్ తప్పదని, రెండోసారి కొవిడ్ అనేది పలుఅంశాల మీద ఆధారపడి ఉంటుందన్నారు. కరోనా ఇన్‌ఫెక్షన్ నుంచి కోలుకున్న తర్వాత కూడా కొంతకాలం పాటు శరీరంలో వైరల్‌లోడ్ తక్కువ మొత్తంలో కొనసాగుతుం ది. ఫలితంగా కొందరిలో తిరిగి కొవిడ్‌లక్షణాలు మొదలై మరోసారి కొవిడ్‌కు గురయ్యే అవకాశం ఉంది.

బూస్టర్‌డోస్ వేసుకుంది కొద్దిమందే.. యువకులతో పోలిస్తే రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం బూస్టర్‌డోస్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో బాగంగా 60ఏళ్లు పైబడిన వృద్ధులు,మధుమేహం, హైపర్ టెన్షన్ సహా కిడ్నీ, కాలేయ గుండె జబ్బులు, కాన్సర్‌తో బాధప డుతున్న రోగులు, హెల్త్‌కేర్ వర్కర్లకు బూస్టర్ డోస్ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆతర్వాత 18ఏళ్లు పైబడిన వారికి సైతం బూస్టర్‌డోస్ వేస్తుంది. అయితే ఇప్పటివరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ , జిల్లాల్లో ఈకార్యక్రమం 50శాతం కూడా మించలేదు.

నిబంధనలు పాటిస్తే సేఫ్.. మాస్కులు, భౌతికదూరం పాటిస్తూ.. కొవిడ్ మార్గదర్శకాలు పాటిసూ్తఏవేరియంట్ వచ్చినా ప్రాణాలకు ముప్పు ఉండదని వైద్యులు చెబుతున్నారు. ఒమిక్రాన్‌ను భయాందోళన నేపథ్యంలో టీకాలు తీసుకుంటే మరింత రక్షణ లభిస్తుందని సూచిస్తున్నారు. గ్రేటర్‌లో 60శాతం మంది మాస్కులు సరిగ్గా ధరించడం లేదంటున్నారు. కావున వ్యాక్సిన్ డోస్‌లు తీసుకోనివారు తీసుకోవాలని, మాస్కులు, శానిటైజర్లు వాడాలని పేర్కొంటున్నారు.

విద్యార్థినిలతో నగర మేయర్, సిపి

స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా బంజారాహిల్స్‌లో త్రివర్ణ పతకాలతో రెండు వేల మంది విద్యార్థులతో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి

జివికె మాల్‌లో గాంధీ సినిమా వీక్షించడానికి వచ్చిన విద్యార్థులతో నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్

క్రికెట్ ఆడుతూ కుప్పకూలిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: క్రికెట్ ఆడుతూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన ఘటన హైదరాబాద్ శివారు రాజేంద్ర నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుజరాత్‌కు చెందిన తుస్సార్ అనే వ్యక్తి నగరంలోని ఓసంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. బుధవారం రాజేంద్రనగర్ పరిధిలోని సన్‌సిటీ ఎస్‌బిఐ గ్రౌండ్‌లో తుస్సార్ క్రికెట్ ఆడుతూ ఒక్కసారి కుప్పకూలి పోయారు. వెంటనే స్థానికులు ఆయన్ను సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మధర్ థెరిస్సా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

నిజాంపేట్, ఆగష్టు 10 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీలో బుధవారం మధర్ థెరిస్సా వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ జనరల్ బాడీ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ కొలన్ శ్రీనివాస్‌రెడ్డి నూతన జనరల్ బాడీని ఎన్నుకున్నారు. కొత్త కమిటీ సభ్యులలో చైర్మన్ కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రెసిడెంట్ దాలి నాయుడు, పితాని శ్రీనివాస్‌రావు, నర్సింగ రావు, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, శివ, మూర్తి కో-ఆర్డినేటర్ బుజ్జి, సలహాదారులు ప్రభాకర్‌రెడ్డి, అద్దంకి శ్రీనివాసరావు, పల్లె శ్రీనివాసరావు, నాగభూషణం ఉన్నారు.

కొన్నింటికి మోదం..

మరికొన్నింటికి ఖేదం

టిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం తీరు ఇది

ఉచిత సేవల తరహాలో సమస్యలను పట్టించుకోవాలి : కార్మికులు

హైదరాబాద్ ఆగస్టు 10 ప్రభాతవార్త : అసలే నష్టాలతో కునారిల్లుతున్న ఆర్‌టిసి ఆ లోటును పూడ్చుకునేందుకు యత్నించడం లేదా? ప్రజారవాణా సంస్థ ఆర్‌టిసి ఒక వైపు ప్రయాణికులకు దగ్గరవుతూనే మరో వైపు సంస్థ ఉద్యోగులకు ఒకింత దూరం అవుతోందా? ఉద్యోగులకు ఇచ్చే వేతనాలకే కటకట మంటున్న పరిస్థితులలో ఉచిత సేవలందించడం సరి అయిన నిర్ణయమేనా? కాదా.. ? వంటి ప్రశ్నలకు వినియోగదారుల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు సకాలంలో చెల్లిస్తూ వారికి రావాల్సిన బకాయిలు ఇన్‌సెంటివ్‌లను మాత్రం కాలయాపన చేస్తుండడం పట్ల గ్రేటర్ హైదరాబాద్ ఆర్‌టిసి ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. సంస్థ ఆదాయం పెరిగితేనే తప్ప వాటిని సకాలంలో ఇవ్వలేని పరిస్థితి అయితే ఇతర సంస్థల మాదిరిగానే ఆర్‌టిసి కూడా ఉచిత సేవలను కొనసాగిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న బస్టాండ్‌లలో ఉచితంగా పలు సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి వాటికి నామమాత్రపు రుసుములు పెట్టినా వినియోగదారులు కట్టుకోగల్లుతారని, ఏసి బస్సుల కొనుగోళ్ల కంటే కూడా సాధారణ బస్సులను కొంటేనే కాస్తో కూస్తో ప్రయోజనం ఉంటుందని ఆర్‌టిసి ఉద్యోగులు చెబుతున్నారు. ఇలాంటి వాటిని గట్టిగా ప్రశ్నించే వారున్నా వారికి ఆ అవకాశం లేకుండా పోతోంది. దీనికి కారణం కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతిస్తూ గుర్తింపుసంఘం ఎన్నికను నిర్వహించనూ లేదు. అంతే కాదు పెండింగ్ సమస్యలు ఏళ్లుగా పెండింగ్‌లోనే ఉంటున్నాయి. ఇలాంటి అంశాలను ప్రస్తావిస్తూ పాలు సంఘాలు ఇటీవల కార్మికశాఖ కమిషన్‌ను కలిసినా వారి వేదన అరణ్య రోదనగాను మిగులుతోంది. పని గంటలు భారీగా పెరుగుతున్నా అడిగే నాథుడే లేడంటున్నారు. డ్యూటీ పని దినాలను తగ్గిస్తున్నారని అంటున్నారు. డబుల్ డ్యూటీలు చేయించుకుంటున్నా ఓవర్ టైమ్‌కు సంబంధించిన డబ్బులు వేతనంలో జమ కావడం లేదని ఆర్‌టిసి కార్మికులు తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని అయినా తమ సమస్యలను పట్టించుకోవాలని ఆర్‌టిసి సిబ్బంది చెబుతున్నారు.

నష్టాలంటూ.. ఈ ఉచిత సేవలు అవసరమా?!

స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆర్‌టిసి పలు ఉచిత సేవలను కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఈ నెల 15న ఆర్‌టిసి పార్సిల్ సేవలను ఉచితంగా అందించనున్నట్లు ప్రకటించింది. గరిష్టంగా కిలో బరువుఉన్న పార్సిళ్లను ఉచితంగా చేరవేస్తామని అధికారులు తెలిపారు. ఇది 75 కిలోమీటర్ల దూరం వరకు తమకు పంపించేందుకు వీలు ఉంటుందని చెబుతున్నారు. ఇక పోతే వజ్రోత్సవాలను పురస్కరించుకునే 75 ఏళ్లపై బడిన వృద్ధులకు తార్నాక ఆర్‌టిసిలో రాయితీతో కూడిన వైద్య సదుపాయాలను అందించేందుకు టిఎస్ ఆర్‌టిసి నిర్ణయం తీసుకుంది. ఈ నెల 15 నుండి 22వ తేదీ వరకు తార్నాక ఆర్‌టిసి ఆసుపత్రిలో ఈ సేవలను పొందవచ్చని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ చెప్పడాన్ని ఉద్యోగులు గుర్తు చేస్తున్నారు. ప్రయాణికులకు సేవలందించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అయితే తమ సమస్యలను పట్టించుకునే విషయంలోనే ఇలాగే ఉదారత ఎందుకు ఉండదని ప్రశ్నిస్తున్నారు. కనీసం ఖాళీ దుకాణాలనైనా అద్దెకు ఇచ్చి వచ్చే ఆదాయాన్ని సిబ్బంది వేతనాలు, ఇతరత్రా వినియోగించాలని చెబుతున్నారు. ప్రస్తుతం ఎంజిబిఎస్‌లో ఇంకా 20 నుండి 30 వరకు దుకాణాలు ఖాళీగానే ఉంటున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు.

మెహిదీపట్నంలో పేలిన సిలిండర్..

ఉలిక్కి పడ్డ ప్రజలు

మెహిదీపట్నంలో సిలిండర్ పేలుడుతో శిథిలమైన భవనం

మెహిదీపట్నం, ఆగస్టు 10 ప్రభాతవార్త : ఎంఎంఆర్ దీపట్నంలోని ఓ కమర్షియల్ కాంప్లెక్స్‌లో గ్యాస్ సిలిండర్ పేలడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ సంఘటన ఆసిఫ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మెహిదీపట్నంలోని మేరాజ్ చౌరస్తాలో ఉన్న కింగ్స్ రెస్టారెంట్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు సిలిండర్ పేలింది. ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో స్థానిక ప్రజలు ఉలిక్కి పడ్డారు. ప్రాణనష్టం జరుగకపోవడంతో స్థానికులంతా ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేసింది. స్వల్పంగా ఆస్థినష్టం సంభవించింది. వరుసగా రెండు సిలిండర్లు పేలడంతో ఏమి జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందారు. ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. ఽసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలు స్వచ్ఛందంగా మొక్కలు నాటాలి

సైబరాబాద్ సీపి స్టీఫెన్ రవీంద్ర

నార్సింగి, ఆగస్టు 10 ప్రభాతవార్త : ప్రజలు స్వచ్ఛందంగా మొక్కలు నాటాలని సైబరాబాద్ పోలీసు కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం నార్సింగి కొత్త పోలీసు స్టేషన్ ఆవరణలో మన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి బెలూన్లు గాలిలోకి వదిలి పెట్టారు. ఈ సందర్భంగా సీపీ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో మనమంతా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. వేలాది మంది స్వాతంత్ర్య సమర యోధుల ప్రాణత్యాగాల పలితంగా నేడు మనం స్వాతంత్ర్యంను అనుభవిస్తున్నామన్నారు. ప్రతీ ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణంను కాలుష్యం నుంచి కాపాడాలన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారు

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో కెసిఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలంతా విసిగివేసారిపోయారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎఐసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా 'ఆజాదీకీ గౌరవ్‌యాత్ర' కార్యక్రమాన్ని ముషీరాబాద్ నియోజకవర్గంలో అడిక్‌మెట్ డివిజన్‌లో అంజన్‌కుమార్‌యాదవ్ ప్రారంభించి ప్రసంగించారు. పెద్దసంఖ్యలో అడిక్‌మెట్‌ను నుంచి ప్రారంభమైన ర్యాలీ రామ్‌నగర్ చౌరస్తామీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాశం అనీల్‌యాదవ్, మాజీకార్పొరేటర్ కల్పనాయాదవ్, రుషికేశ్, జిఎన్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు విడి.కృష్ణ, బి బ్లాక్ అధ్యక్షుడు అంజియాదవ్, రామ్‌నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జోహెర్ హుస్సేన్, అడిక్‌మెట్ అధ్యక్షుడు నాగేందర్, తిరుమల్, మేడి సురేశ్, గుర్రం శంకర్, ఆవుల లోకేష్‌యాదవ్ తదితరులతో పాటు వందలాది మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ప్రధానంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలను, నిత్యావసర వస్తూవులపై జిఎస్టీ విధింపు, పేదలపై పన్నులభారం, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించబోతున్నట్లు వివరంచారు.

టి 20 క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా హైదరాబాద్

హైదరాబాద్ ఆగస్టు 10 ప్రభాతవార్త : ఫస్ట్ టి20 తెలంగాణ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా హైదరాబాద్ నిలిచింది. ఈ నెల 6 నుండి రెండు రోజుల పాటు జరిగిన తెలంగాణ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మెదక్, నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్‌కు చెందిన బదిరులు ఈ క్రీడలలో పాల్గొనగా విన్నర్ గా డి. విజయ్ కుమార్ (కెప్టెన్) హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచింది. కాగా కె. నరేష్ కెప్టెన్ ఆధ్వర్యంలోని రంగారెడ్డి జిల్లా జట్టు రన్నరప్ గా నిలిచింది. హైదరాబాద్ టీమ్‌లో డి. విజయ్ కుమార్ కెప్టన్ కాగా వేణు శిలివేరు, డి. అవినాశ్, పి. వెంకటేశ్వరరావు, కె రాజేశ్ రెడ్డి, అబ్దుల్ రహమాన్, అమిత్ తిర్కీ, ఏ అజయ్ కుమార్, కెఎస్ మిత్రా మల్లేష్, సర్ఫరోజ్, శివ కృష్ణ యోహాను నూతక్కి పాల్గొన్నారు. కాగా బెస్ట్ ఆఫ్ ద బౌలర్‌గా కెఎస్ మిత్రా, బెస్ట్ ఆఫ్‌ద బ్యాట్స్‌మెన్‌గా ,బెస్ట్ ఆఫ్ ద సిరీస్‌గా ఎస్ వేణు నిలిచారు.

గృహిణి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, ఆగష్టు 10 ప్రభాతవార్త: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేష న్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కొంపల్లి బొబ్బలి ఎంపైర్‌లో నివాసం ఉంటున్న రినితారెడ్డి(33) గత కొద్ది కాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటూ తల్లి వద్దే ఉంటుంది. రినితా రెడ్డి ఇంట్లో కనిపించకపోవడంతో కంగారు పడిన తల్లిదండ్రులు ఇంట్లో, అపార్ట్‌మెంట్ చుట్టుపక్కల చూడగా ఎక్కడా కనిపించలేదు. కొద్ది సేపటి తరువాత అపార్ట్‌మెంట్ కింద నుంచి పెద్ద పెద్ద అరుపులు వినిపించడంతో వెళ్ళి చూడగా తమ కుమార్తె 5వ అంతస్తు నుంచి కిందకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

చార్మినార్ వద్ద జాతీయ పతాకావిష్కరణ

చార్మినార్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి అధ్యక్షులు జి.నిరంజన్,కాంగ్రెస్ నాయకులు కన్నయ్యలాల్

యాకుత్‌పుర, ఆగష్టు 10 ప్రభాతవార్త : ఆజాదీ కా అమృత్ ఉత్సవాలలో భాగంగా రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో బుధవారం చారిత్రక చార్మినార్ వద్ద సార్మక సమితి అధ్యక్షులు జి.నిరంజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుస్తె శ్రీ కాంత్,జి. ఆనంద్, రాజేందర్ రాజు, జి.దినేష్,ఓం ప్రకాష్ శర్మ,అశోక్ రెడ్డి, మూసాఖాశిం, రాజేష్ వాల్మీకి, దిలావర్,కె.వినయ్,ప్రమోద్‌రెడ్డి,మామిడాల క్రిష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

పురానాపూల్‌లో జాతీయ పతాకాలు పంపిణీ

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవాలలో భాగంగా పురానాపూల్‌లో బుధవారం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్,సీనియర్ టిఆర్ఎస్ నాయకులు పెండ్యాల లక్ష్మణ్, విష్ణుగౌడ్‌తో పాటు పలువురు నాయకులు కలిసి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. పాతబస్తీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పుస్తె శ్రీ కాంత్ తెలిపారు.

బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

పార్లమెంట్ ఎదుట జరిగిన ప్రదర్శనలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని వివిధ శాలలో పనిచేస్తున్న బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది బిసిలు బుధవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఎదుట భారీగా ధర్నా చేపట్టారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది బిసి ఉద్యోగులు, నిరుద్యోగులు పాల్గొన్నారు. అంతకు ముందు వారు పార్లమెంట్ ఎదుట ప్రదర్శన నిర్వహించారు. కొంత మంది కార్యకర్తలు పార్లమెంట్‌లో చొచ్చుకుని వెళ్ళడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగి కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించడానికి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం ఏలాంటి అవాంతరాలు లేవని, గతంలో పాలకులు చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే బిసి వ్యతిరక వైఖరి అవలంబించడం వల్లనే బిల్లు పెట్టలేదని ఆరోపించారు. మండల్ కమిషన్, నాచియప్పన్ కమిషన్ సిఫార్సు చేసినప్పటికి ప్రభుత్వాలు పటించుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బిసిలు చాలా తక్కువగా ఉన్నారని, ఉన్న త పదవులైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా కూడా చేయలేదని విచారం వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో బిసిలు వెనుకబడి ఉన్నారని, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మిగిలిపోయారన్నారు. అజాదికా అమృత్ మహోత్సవాలు సందర్భంగా ప్రధాని బిసిలపై ప్రత్యేకంగా చోరవ తీసుకుని తగు న్యాయం చేయాలని ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ ధర్నా, ప్రదర్శనకు జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ నాయకత్వం వహించగా, నాయకులు కొల జనార్ధన్, వేముల రామకృష్ణ, బర్క్ కృష్ణయాదవ్, నర్సింహ్మగౌడ్, రామ్‌కోటి, చంటి ముదిరాజ్, ఉదయ్‌నేత పాల్గొన్నారు.

వర్గీకరణ అంశాన్ని శాశ్వతంగా అంతం చేయాలి

వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్ జి చెన్నయ్య డిమాండ్

ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న జి.చెన్నయ్య

సైఫాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త: మురిగిపోయిన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సమస్యను శాశ్వతంగా అంతం చేయాలని, భవిష్యత్తులో వర్గీకరణ ఊసేత్తకుండా చూడాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గీకరణ సాధ్యం కాదని కోర్టులు, ఎస్సీ కమిషన్, పలు కమిషన్‌లు చెప్పినప్పటికి ఓటు బ్యాంకు కోసం రాజకీయ పార్టీలు ఎస్సీలను మోసం చేస్తున్నాయని, అభివృద్ధి, సంక్షేమం, రిజర్వేషన్‌లు పెంపుదలను పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం న్యూఢిల్లీలో సమితి ప్రతినిధి బృదం జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విజయసాంప్లాను కలిసి వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ గతంలో సాక్షాత్తు ఎస్సీ కమిషన్ సభ్యులు, ఛైర్మన్ వర్గీకరణ సాధ్యం కాదని చెప్పినప్పటికి రాజకీయ పార్టీలు తమ పబ్బం గడుపుకోవడానికి వర్గీకరణ అంశాన్ని తెలుగు రాష్ట్రాలలో తీసుకువచ్చి మాల, మాదిగల మధ్య గత రెండున్నర దశాబ్దాలుగా చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు. తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణ చేపట్టకుండా అడ్డుకోవాలని ఆర్డినెన్స్‌లు తీసుకువస్తే ఆనేక సమస్యలు వస్తాయని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనా విధానానికి తూట్లు పోడిచనట్లవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోరాట సమితి ఢిల్లీలో చేపట్టిన మహా ధర్నా నేటితో 4వ రోజుకు చేరుకుంది. ఛైర్మన్‌ను కలిసిన వారిలో సమితి ఉపాధ్యక్షులు చెరుకు రాంచందర్, పిల్లి సుధాకర్, జి.రమేష్, బల్వంత్‌రావు, కనకరాజు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతిసమైక్యతను చాటాలి

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఫ్రీడం పార్కులో మొక్కలు నాటుతున్న మంత్రి తలసాని, ఎంపి కేశవరావు, మేయర్ విజయలక్ష్మీ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 10,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతి సమైక్యత, స్ఫూర్తిని చాటాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మీ, కమిషనర్ లోకేష్‌కుమార్‌తో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లోని ఫ్రీడమ్ పార్కులో మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వజ్రోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్య సాధించిన మహనీయుడు గాంధీజీ అని, ఆయన గురించి విద్యార్థులకు తెలియజేప్పేందుకు గాంధీ చిత్రాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సినిమా థియేటర్లలో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. అలాగే 75 ప్రాంతాల్లో ఫ్రీడమ్ పార్కులను ఏర్పాటు చేసి, మొక్కలు నాటుతున్న పేర్కొన్నారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత కాంగ్రెస్‌ది - మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, ఆగస్టు 10, ప్రభాతవార్త : దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం దోమలగూడలో నిర్వహించిన ఆజాదికా గౌరవ యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రజలకు హామీలు ఇస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. దళితునికి మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం అంటూ కేసీఆర్ హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తే, మోదీ ప్రతి ఒక్కరి ఎకౌంట్‌లో 15 లక్షలు వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ చేస్తూ, కార్పొరేట్‌లకు అనుకూలంగా పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. ఆనాడు దేశానికి స్వాతంత్రం తెచ్చింది, నేడు తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ప్రజలకు బీజేపీ టీఆర్ఎస్‌లపై నమ్మకం పోయిందని, కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీనేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు వి.డి.కృష్ణ, మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్, వాజిద్‌హుస్సేన్, నగర ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, మేడి సురేష్, గుర్రం శంకర్, జి.ఎన్. కేశవ్, అంజియాదవ్, ధరణి పాల్గొన్నారు.

ఆజాది కా గౌరవ్ యాత్రలో అంజన్‌కుమార్ యాదవ్

దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

కంటోన్మెంట్, ఆగస్టు 10, ప్రభాతవార్త : మేధోపరమైన వైఖల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు తగిన శిక్షణ ఇచ్చి వారి అభ్యున్నతికి సేవలు అందిస్తున్న నేషనల్ ఇనిస్టిట్యూట్ పర్‌దా ఎం పవర్‌మెంట్ సేవలు అమోఘమైనవని నీపిడ్ ఫినోమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.నాంచారయ్య, ఫినోమ్ సిఈఓ మహిబైరెడ్డిలు పిలుపు నిచ్చారు. నీపిడ్ ఫినోమ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బోయిన్‌పల్లిలోని జాతీయ మానసిక వికలాంగుల కేంద్రంలో మానసిక వికలాంగుల కేంద్రంలో శిక్షణ పొందుతున్న 100 మంది చిన్నారులకు 25 లక్షల విలువ వివిధ రకాల కిట్లను, 6లక్షల విలువ చేసే మారుతీ వ్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైఖల్యంతో బాధపడుతున్న దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదే విధంగా వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీపిడ్ ఫినోమ్ సంస్థ ప్రతినిధులు శివానంద్, రామ్‌కుమార్, గణేష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో ప్రదర్శించిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న మానసిక వికలాంగులు

తమపై ఎవరు కూడా సానుభూతి చూపించాల్సిన అవసరం లేదు - బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త : ప్రతిభా సామర్థ్యాలు, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలకు చేరువ అయ్యేందుకే స్వేరోస్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఫెలోషిప్‌లు అందజేయనున్నట్లు స్వేరోస్ నెట్‌వర్క్ వ్యవస్థాపకులు, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో స్వేరోస్ ఫౌండేషన్ అధ్యక్షుడు మోదుగు దేవదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంబిబిఎస్, ఇంజనీరింగ్, వివిధ పీజీ కోర్సులు అభ్యసిస్తున్న 30 మంది పేద విద్యార్థులకు నిర్వాహక సంస్థ ద్వారా రూ.4.80లక్షల విలువ చేసే ల్యాప్‌టాప్, చెక్కులు అందించి ప్రసంగించారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను నిరాశపరిచేందుకే పలానా తక్కువ కులానికి చెందినవారనే ప్రొగ్రామింగ్ తయారు చేశారని, తమపై ఎవరూ కూడా సానుభూతి చూపించాల్సిన అవసరం లేదని, ఈ తరం విద్యార్థులు రాత్రి, పగలు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నెట్‌వర్క్ కార్యనిర్వాహక చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య, సీనియర్ స్వేరో నాయకులు కందికంటి విజయకుమార్, ముత్యాల కిషన్, డాక్టర్ అరుణకుమారి, ప్రొఫెసర్ రామకృష్ణ, పైలాన్ కృష్ణ, ప్రొగ్రెసివ్ పేరెంట్స్ అసోసియేషన్(పిపిఏ) రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, స్వేరోస్ నెట్‌వర్క్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

జిహెచ్ఎంసి వార్డు కార్యాలయ ఆవరణలో మొక్క నాటిన కార్పొరేటర్

బేగంబజార్, ఆగస్టు 10, ప్రభాతవార్త : స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా బేగంబజార్ జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం ఆవరణలో ఉన్న పార్క్‌లో జిహెచ్ఎంసి, హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలను కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి 14 డిప్యూటి కమీషనర్ డి.డి నాయక్, హార్టికల్చర్ మేనేజర్ భూమ, యుసిడి అధికారులు, సానిటేషన్ సూపర్‌వైజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానికులు కొందరు వచ్చి పార్క్‌లో మొక్కలు తీసివేయాలని ఎమ్మెల్యే రాజా సింగ్ చెప్పడంతో అధికారులకు ఫోన్ చేసి రెండు వరుసలు మొక్కలు తీసివేసినట్లు తెలిసింది.

మొక్క నాటుతున్న కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్

నాటకోత్సవాలు ప్రారంభం

చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త : కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సినీనటులు, నట విరాట్ రావుగోపాలరావు నాటకోత్సవాలు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్, తెలంగాణ చిలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనీల్ కూర్మాచలం హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటులు సుబ్బరాయశర్మ, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

ఇంటింటికీ జాతీయ జెండా పంపిణీ

మొక్క నాటుతున్న మాజీ కార్పొరేటర్ లాస్య నందిత

జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బోనాలశ్రీనివాస్‌గుప్త

ఖైరతాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త : ఖైరతాబాద్‌లోని బస్తీల, కాలనీలలో ఇంటింటా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డిల నేతృత్వంలో జాతీయ పతకాలను పంపిణీ చేయడం జరిగింది. బల్దియా ఆధీనంలోని ఎన్ఎన్ఎ పోలీసు విభాగం తదితర వంటి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు సేవాసంస్థలు, పలు అసోసియేషన్ల ప్రతినిధుల బృందం వారు జాతీయ జెండాల పంపిణీలో పాల్పంచుకున్నట్లు స్పష్టమవుతోంది. 75 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచినందున ఈ యేటా ఘనంగా స్వాతంత్ర వేడుకలను జరుపుకునేందుకు అంతా సిద్ధమవుతున్నారు. ఇదంతా వజ్రోత్సవాల సందర్భమేనని వారంటున్నారు. ఏదిఏమైనా వేడుకలు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు, పలు సేవాసంస్థల ట్రస్టుల, అసోసియేషన్ వారు సైతం వేడుకలకు ముందునిలుస్తున్నారు.

చిక్కడపల్లి : భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు జిహెచ్ఎంసి సర్కిల్-15 ఇంచార్జ్ డిప్యూటీ కమిషనర్ మురళీ వివరించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో సుమారు 70వేల జాతీయ జెండాలు, మరో 70వేల జాతీయ నమూనా స్టిక్కర్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రామ్‌నగర్ డివిజన్‌లో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిహెచ్ఎంసి ముషీరాబాద్ సర్కిల్ పరిధిలోని 6 డివిజన్‌లలో ఒక్కో డివిజన్‌కు ఒక్కో నోడల్ అధికారిని నియమించడం జరిగిందని, ఆ అధికారి పర్యవేక్షణలో ఎస్ఎఫ్ఏలు, యూఎంఎన్‌లు, ఇతర సిబ్బంది జాతీయ జెండాల పంపిణీ చేపడుతారన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది అందజేసిన జాతీయ జెండాను పౌరులు తమ ఇండ్లపై ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ల సహకారం పూర్తిస్థాయి లో తీసుకుంటున్నట్లు వివరించారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనందరం స్వాతం త్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని, ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య స్వేచ్ఛావాయువుల ను పీల్చుకుంటున్నామని గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సంబురాలోల ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆమె కోరారు.

సికింద్రాబాద్ : 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకోవాల్సిన అవసరం ఉందని, ఇందులో యువకులు మరింత ఉత్సాహంగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది దేశబోయిన రఘు అన్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వారాసిగూడ, రాఘవేంద్రనగర్‌లలో ఇంటింటికి తిరిగి జాతీయ పతాకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించుకొని 75 వసంతాలు గడుస్తున్న సందర్భంగా దేశం ఎంతో వైభవంగా ఉత్సవాలను జరుపుకుంటోందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు జాతీ య పతాకాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యాక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

జాతీయ గీతాన్ని ఆలకిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ సుఖేందర్‌రెడ్డి, ఆర్టీసి ఉద్యోగులు

అడ్డగుట్ట : 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ఆర్టీసి ఉద్యోగులు, కాలనీ ప్రతినిధులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులందరు భాగస్వాములై దేశ భక్తిని చాటి చెప్పాలని కంటోన్మెంట్ డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) సుఖేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిపోలో జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని వారం రోజుల పాటు ప్రతి ఉదయం 11 గంటలకు జాతీయ గీతాన్ని ఆలకించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎఫ్ బాల్‌రాజ్, ఆర్టీసి సూపర్‌వైజర్లు సుందర్, వేణుగోపాల్, దయాకర్‌రెడ్డి, ముత్యాలు, రమేశ్, కుమార్, సింహారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ జెండా పంపిణీ చేస్తున్న దేశబోయిన రఘు

కంటోన్మెంట్ : స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములై ఇంటింట జాతీయ పతాకాలను ఎగరవేయాలని మాజీ కార్పొరేటర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత పిలుపునిచ్చారు. స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటుతూ ఇంటింటికి జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు శివకుమారి, బత్తుల నారాయణ, పంగ రాజయ్య, జోడి బ్రదర్స్ సంతోష్, పరశరామ్, నర్సింగ్, నాగినేని సరిత, సదానంద్ గౌడ్, ముప్పిడి మధుకర్, అశోక్, సానాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అప్జల్‌గంజ్ : స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన,గణ,మన 50 రోజులు పాల్గొన్నండి జాతీయ జెండాను ఎగురవేయండి-జాతీయ గీతం ఆలపించండి నినాదాన్ని పిలుపు నిచ్చారు. 50 రోజులపాటు జాతీయ జెండాను ఎగురవేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఏక్తా పార్టీ ప్రతినిధులు, విద్యార్థులు, అభిమానులు, వ్యాపారులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి

కంటోన్మెంట్, ఆగస్టు 10, ప్రభాతవార్త : ప్రజలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు శ్రీగణేష్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం 5వ వార్డు కాకగూడలో శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ మేరకు పూజలు నిర్వహించి ప్రజలందరు ఆయురారోగ్యలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు హరితహారం

చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త : మాతా వాకర్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు సిహెచ్.విశ్వనాథ్‌రెడ్డి, ముఖ్యసలహాదారు ఎ.రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా పద్మాకాలనీలోని సమోసా పార్కు వద్ద మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు వి.నాగభూషణం హాజరై వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి డాక్టర్ శరత్‌కుమార్, కార్యదర్శి కేశవ్‌రావు దేశ్‌పాండే, కార్యనిర్వాహక కార్యదర్శులు అల్లాడి శ్రీనివాస్, ఉదయ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పంపిణీ చేసిన దృశ్యం

బిహార్ పరిణామాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా జరిగే అవకాశం

- రాష్ట్రీయ జనతాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శోభాయాదవ్

చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త : బిహార్ రాష్ట్రంలో రాజకీయ మార్పుతో బిజెపి పార్టీకి గడ్డురోజులు ప్రారంభమైనట్లేనని రాష్ట్రీయ జనతాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు, సౌత్ ఇండియా ఇంచార్జ్ శోభాయాదవ్ వ్యాఖ్యానించారు. బుధవారం బాగ్‌లింగంపల్లి ఆమె విలేకరులతో మాట్లాడారు. బిహార్ రాష్ట్రంలో జరిగిన పరిణామాలే ఇతర రాష్ట్రాల్లో జరిగే అవకాశం లేకపోలేదని, ముందుగానే పసిగట్టిన నితీష్ సర్కార్ వేగంగా పావులు కదపడంతో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిందని, ఇందులో భాగంగా జేడీ(యు) అగ్రనేత నితీష్ కుమార్ తన రాజకీయ చతురతతో కాంగ్రెస్, ఆర్‌జేడీలతో కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం, ఈ సంఘటన బిజెపికి మింగులుపడడం లేదని అన్నారు. విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు షాక్ ఇస్తున్న బిజెపి ఆ పార్టీ నితీష్‌కుమార్ భారీ షాక్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారిందని అన్నారు. జేడీ(యు)ను బలహీనపరిచేందుకు బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈ పరిణామాలు చోటుచేసుకోవాల్సి వచ్చిందన్నారు.

నిషేధిత నార్కోటిక్ సింథటిక్ డ్రగ్ తయారి కేంద్రం గుట్టురట్టు

మన్సూరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త : గుట్టుచప్పుడు కాకుండా నడుపుతున్న నిషేదిత నార్కోటిక్ సింథటిక్ డ్రగ్ తయారి కేంద్రాన్ని భువనగిరి ఎస్ఓటి పోలీసులు మరియు ఉప్పల్ పోలీసులు గుట్టురట్టుచేశారు. గుంటూరు కు చెందిన పులిచర్ల శ్రీనివాస్‌రెడ్డి (52) నగరంలో తార్నాకలో నివసముంటున్నాడు. అయితే ఐడిఏ ఉప్పల్‌లో ఆక్షాజ్ మోలో రిసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నాంపల్లి లెనిన్‌బాబు నెలకొల్పాడు. కాగా లెనిన్‌బాబు గతంలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పిజీ చేసి సైంటిస్ట్‌గా రకరకాల కంపెనీలో పనిచేశాడు. అనంతరం 2014 లో ఆక్షాజ్ అనే కంపెనీని నాచారంలో నెలకొల్పాడు. అందులో కొన్ని ఔషదాలు తయారుచేసి అనంతరం ఉప్పల్‌కు తన ల్యాబ్‌ను 2019లో మార్చాడు. కాగా యాదగిరి అనే వ్యక్తి లెనిన్‌బాబుకు శ్రీనివాస్‌రెడ్డిని పరిచయం చేయడంతో ఇద్దరు కలిసి నిషేదిత డ్రగ్స్‌ను తయారు చేయడం ప్రారంభించారు. కాగా శ్రీనివాస్‌రెడ్డిపై 2018 లో ఇదే తరహా కేసులో జైలు జీవితం గడిపాడు. అనంతరం గత 3 నెలల క్రితం లెనిన్‌బాబును మళ్లీ కలిసి ఉప్పల్‌లో ఉన్న ల్యాబ్‌లో నిషేదత డ్రగ్స్‌ను తయారుచేస్తుండగా విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి వారిని ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 30 లక్షల విలువచేసే మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ శతాబ్ది ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ కో చైర్మన్ పేరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన వస్తూవులు, పరికరాలను పంపిణీ చేశారు. ఉప్పల్‌లోని రెండు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని రెండు ఎలక్ట్రానిక్ బోర్డులు, ల్యాప్‌టాప్ సపోర్ట్‌తో ఏర్పాటు చేశారు. అదే విధంగా 50 బెంచీలు, 1100 మందికి బెల్టులు, షూ ఇవ్వడం జరిగింది.

భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే ఉన్నతమైంది

చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త : భారతీయ సమాజానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, బావోద్వేగ అంశాలు సంస్కృతికి మూలమైన కళలు, జీవన విధానం, సహజీనం, సంప్రదాయాలు, విశ్వాసాలు ప్రపంచంలోనే అత్యున్నత మైనవని సికింద్రాబాద్ వైజ్ మెన్ క్లబ్ సంస్థ కార్యక్రమ నిర్వాహకులు వైఎస్ఆర్.మూర్తి అన్నారు. 76 సంవత్సరాలు స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకుంటున్న తరుణంలో 'భారతీయం' అనే అంశంపై నిర్వహించిన కవితాగోష్టిలో ప్రముఖులు పాల్గొని మన సంస్కృతిని ప్రతిబింభించే నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. నేడు కూచిపూడి నృత్యాలు ప్రపంచంలోనే మంచి ఆదరణ పొంది అనేకదేశాలలో విశ్వవిద్యాలయాల్లో నృత్యాంశంగా చేర్చారని, కూచిపూడి నృత్యగురువులు వేముల రాధిక వివరించారు. వైజ్‌మెన్ సంస్థ-2022-23 సంవత్సరం నూతన కార్యవర్గ అధ్యక్షుడు రామాగౌడ్‌ను అంతర్జాతీయ రీజనల్ డైరెక్టర్ ఎస్.రామలింగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. వైఎస్ఆర్.మూర్తి సంస్థకు అనుబంధ సేవ స్వమ్స్‌గా ఫ్రెండ్స్ సర్కిల్ అనే నూతన సంస్థకు శ్రీకారంచుట్టారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్.శంకర్‌రెడ్డి, షహానాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యకళాకారులను సత్కరించిన దృశ్యం

నాటక రంగాన్ని కాపాడుకోవాలి - జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు

చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త : నాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సినీనటులు, నట విరాట్ రావుగోపాలరావు నాటకోత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ ఎ.రామలింగేశ్వ రరావు హాజరైన నాటకరంగానికి చెందిన కళాకారులను సత్కరించి అభినందిం చారు. ఈ సందర్భంగా విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్, బిఎం.రెడ్డి దర్శకత్వం వహించిన 'సాక్షి' నాటక ప్రదర్శన అద్భుతంగా సాగింది. అదే విధంగా మల్లాది రవికిరణ్ రచన, మల్లాది భాస్కర్ దర్శకత్వంలో 'లెక్క తప్పింది' నాటక ప్రదర్శన అందరిని ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత డాక్టర్ డి.ఉదయ్‌భాస్కర్, ఎపి ప్రభుత్వ పూర్వ అదనపు కార్యదర్శి డాక్టర్ బిఎస్ఎస్.కుమార్, ప్రముఖ చారిత్రక నాటక పరిశోధకులు డాక్టర్ పుచ్చా వెంకటరామశాస్త్రి, నిర్వహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పూల మొక్కల పంపిణీ

చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త : మాతా వాకర్స్‌క్లబ్ ముఖ్యసలహాదారు రామలింగేశ్వరరావు, కార్యనిర్వాహఖ కార్యదర్శులు నీలా దయానంద్, అల్లాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి పూల మొక్కల పంపిణీ చేశారు. రిటైర్డ్ ఐజి (ఫోరెన్సిక్) నరసింహమూర్తి సతీమణి మంజుశ్రీలకు మొక్కలను అందించారు.

మొదటి దశలో మురికి వాడల్లో, పార్కుల్లో సిసి కెమెరాలు

- స్టాండింగ్ కమిటీలో 10 అంశాలకు ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త : హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో మొదటి దశలో మురికి వాడలు, పార్కులలో 8000 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు రెండు సంవత్సరాల పాటు నిర్వహించేందుకు రూ. 19,18,52,480 మంజూరుకి స్థాయి సంఘం ఆమోదం తెలిపింది. బుధవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్థాయి సంఘం సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మేరకు మాట్లాడుతూ కమిటీ సభ్యుల సహకారంతో స్టాండింగ్ కమిటీ సమావేశంలో 10 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో స్థాయిసంఘం సభ్యులు దేవేందర్‌రెడ్డి, అబ్దుల్ సలాం షాహిద్, పర్వీనా సుల్తానా, సామల హేమ, విజయకుమార్‌గౌడ్, మహమ్మద్ రషీద్, ఫరీదుద్దిన్, సిఎన్ రెడ్డి, మందాడి శ్రీనివాస్‌రెడ్డి, రావుల శేషగిరి, ప్రేమ్‌కుమార్‌తో పాటు కమిషనర్ లోకేష్‌కుమార్, జాన్‌కెనడీ, అర్బన్ బయోడైవర్సిటీ అదనపు కమిషనర్ కృష్ణ, అదనపు కమిషనర్ అడ్మిన్ సరోజ, ఈఎన్‌సి సరోజ, జియాఉద్దిన్, సిఈ దేవానంద్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి, అదనపు శ్రీనివాస్, జోనల్ కమిషనర్ శంకరయ్య, మమత, పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, సామ్రాట్ అశోక్‌లు పాల్గొన్నారు.

ఎల్‌బినగర్‌జోన్ ఉప్పల్ సర్కిల్‌లో హైదరాబాద్ భూపాలపట్నం అర్బన్ పరిధిలో రద్దీ తగ్

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : మంత్రి తలసాని

ఫ్రీడమ్ పార్కులో మొక్క నాటుతున్న మంత్రి తలసాని

బేగంపేట ఆగస్టు 10,ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపు నిచ్చారు. బుధవారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని హైదర్‌బస్తీలో ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్కులో మంత్రి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు 22వ తేదీ వరకు వజ్రోత్సవ వేడుకలను తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,తెలిపారు. ఇందులో భాగంగానే నగరంలోని 75ప్రాం తాల్లో ఫ్రీడమ్ పార్కులను ఏర్పాటు చేసి మొక్కలను నాటుతున్నటుల వివరించారు. మహాత్మాగాంధీ,భగత్‌సిర్‌చవంటి అనేక మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభిం చిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా గౌడ్,జోనల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, వాటర్‌వర్క్స్ జిఎం రమణారెడ్డి, హార్టికల్చర్ అధికారులు రాఘవేందర్, శ్రీనివాస్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యత పెంపొందినప్పుడే మెరుగైన ఉద్యోగ అవకాశాలు

జెఎన్‌టియు రిజిస్ట్రార్ డా.మంజూర్ హుస్సేన్

గ్రీట్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులతో డా.మంజూర్ హుస్సేన్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త : విద్యార్థులకు నైపుణ్యత తోడైతే ఉద్యోగ అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నికల్ యనివర్సిటీ రిజిస్ట్రార్ డా. మంజూర్ హుస్సేన్ అన్నారు. బుధవారం బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 22వ గ్రాడ్యుయేషన్ డేను పురస్కరించుకుని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత పోటీప్రపంచంలో నైపుణ్యత వారివైపే అవకాశాలు మెగ్గుచూపుతాయని ప్రతిఒక్క విద్యార్థి తాము చదివిన విద్యకు అనుగుణంగా నైపుణ్యతపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులు నిరంతరం శ్రమించడంద్వారా ఉన్నత శిఖరాలను సాధించవ చ్చునని సూచించారు. కార్తికేయన్ నటరాజన్ మాట్లాడుతూ కరోనా వంటి అత్యంతక్లిష్ట పరిస్థితుల్లోనూ చదువును పట్టుదలతో పూర్తిచేసిడిగ్రీ పట్టా పొందటంతో పాటు ఉద్యోగాలు పొందటం అభినందనీయ మన్నారు. కళాశాల డైరెక్టర్ డా.జంధ్యాల నాఆయణమూర్తి మాట్లాడుతూ నిరంతరం నైపుణ్యత పై శ్రద్ధపె ట్టడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభమవుతుందన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సి పాల్ డా.ప్రవీణ్ జ్యాగ్గే, సిఎస్ఇ విభాగాదిపతి మాధవి, కార్యక్రమ సమన్వయకర్తగా గోవిందరావు వ్యవహరించారు.

అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడంలో అనంతమైన తృప్తి ఉంది : ఎమ్మెల్యే

నార్సింగి మున్సిపాలిటీలో ఫ్రీడమ్ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఆగస్టు 10 ప్రభాతవార్త : అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో అనంతమైన తృప్తి ఉంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గండిపేట్ మండలం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో బైరాగిగూడలో, నార్సింగి మున్సిపాలిటీలో రెండు ఫ్రీడమ్ పార్కులను మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు పార్కులలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి హరితవనంలో భాగంగా మొక్కలు నాటారు. ఓపెన్ జిమ్‌లు, చిన్న పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణను సాధించుకున్న తరువాత సీఎం కేసీఆర్ అహర్నిషలు కష్టపడి అన్ని రంగాలలో మన రాష్ట్రంను అగ్రగామిగా నిలిపారన్నారు. భారీ ప్రాజెక్టుల నిరానమణంతో, మిషన్ కాకతీయ పతకంతో రాష్ట్రంలోని చెరువులన్నీ నీటితో నిండిపోయాయని, ఏటా సమృద్ధిగా పంటలు పండి అన్నదాతలు ఆనందంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు రాందాస్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్, నాయకులు నాగరాజు, పాండు, వెంకటేష్ నార్సింగిలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, కౌన్సిలర్ శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, ఆదిత్యరెడ్డి, నాయకులు చంద్రశేఖర్, పొన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'వన మహోత్సవం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

పేట్‌బషీరాబాద్, ఆగష్టు 10 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి దండిమూడి ఎన్‌క్లేవ్‌లో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఫ్రీడమ్ పార్కులో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం జోనల్ కమిషనర్ మమత, ఎమ్మెల్యే వివేకానంద్ కాలనీవాసులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రతి ఒక ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీలు మంగతాయారు, ప్రశాంతి, ఈఈ కృష్ణచైతన్య, కాలనీ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, సెక్రెటరీ ఇంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్ గుప్త, డివిజన్ అధ్యక్షుడు అశోక్, సూరారం డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, మారయ్య, శ్రీకాంత్, వేణుయాదవ్, నాగేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో అపార్టుమెంటు పైనుంచి పడి మహిళ మృతి

మృతిచెందిన సత్యవతి (ఫైల్‌ఫోటో)

గచ్చిబౌలి, ఆగస్టు 10 ప్రభాతవార్త : తాను పనిచేస్తున్న అపార్టుమెంటు మీద నుంచి కిందపడి ఓ మహిళ అనుమానస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చీడికడ మండలం నీలంపేట గ్రామానికి చెందిన బోను ఈశ్వర్‌రావు తన భార్య బోను సత్యవతి(42)తో కలిసి నగరానికి వలస వచ్చాడు. సత్యవతి ఇళ్లలో పనులు చేస్తుండగా, నానక్‌రాంగూడ పరిధిలోని సాయి సిగ్నేచర్ అపార్టుమెంటులో గల మూడవ అంతస్థులో ఉన్న 305 ఫ్లాటులో పనిమినిషిగా కుదిరింది. ఆసుపత్రిలో చికిత్స కోసం గత పది రోజుల క్రితమే కొందరు ఈ ఫ్లాటును అద్దెకు తీసుకోగా, వారి ఇంట్లో పనిమనిషిగా సత్యవతి పనిచేస్తుంది. కాగా బుధవారం మద్యాహ్నం 3.30 ప్రాంతంలో తాను పనిచేస్తున్న మూడవ అంతస్థు ఫ్లాటు నుంచి ఒక్కసారిగా కిందపడిన సత్యవతికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో విషయం గమనించిన స్థానికులు ఆమెను వెంటనే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. కాగా సత్యవతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు, భర్త ఈశ్వర్‌రావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సత్యవతి ప్రమాదవశాత్తు జారి కిందపడిందా లేక ఆత్మహత్య చేసుకుందా, లేక మరేదైనా కారణం ఉందా అనే విషయం విచారణలో తేలుతుందని ఇన్స్‌పెక్టర్ సురేష్ తెలిపారు.

త్రివర్ణ పతకాలు పంపిణీ

కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ తదితరులు

చార్మినార్, ఆగష్టు 10 ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్స వాలలో భాగంగా చార్మినార్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ బుధవారం పురానీహవేలిలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతం త్ర్య దినో త్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదీన చార్మినార్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో ద్విచక్ర వాహనాల ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు. మొగల్‌పుర డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రాధా కృష్ణ, ఫత్తర్‌గట్టి డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహ్మద్ అహ్మద్, టిఆర్ఎస్ నాయ కులు నర్సింగరావు, శ్రీరామ్ పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల రేట్లు పెంచాలి

సైఫాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సివిల్ సప్లయీస్ హమాలీ కార్మికుల హమాలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు నిరవధికంగా సమ్మె నిర్వహిస్తారని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయీస్ హమాలీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాల్‌రాజ్ ప్రకటించారు. ఈ మేరకు సమ్మె నోటిస్ ఇవ్వాలని యూనియన్‌ల జెఎసి నిర్ణయించిందని, ఈ నెల 22న అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట హమాలీలు ధర్నాలు నిర్వహించి కలెక్టర్‌లకు వినతి పత్రాలు ఇవ్వాలని ఆయన సూచించారు. బుధవారం సివిల్ సప్లయ్ కమిషనర్ కార్యాలయం ఎదుట హమాలీ కార్మికులు నిర్వహించిన ధర్నాలో ఆయన ప్రసంగించారు. క్వింటాల్ ఎగుమతి, దిగుమతికి 30 రూపాయలకు పెంచాలని గత 10 నెలలుగా ప్రభుత్వానికి, కార్పోరేషన్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించామని, పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన పట్టించుకోలేదని ఆరోపించారు.

అల్లా చెరువును సందర్శించిన ఎమ్మెల్యే

చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, ఆగష్టు 10 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అల్లా చెరువును బుధవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్, జోనల్ కమిషనర్ మమత సందర్శించి చెరువు సుందరీకరణ పనులను సమీక్షించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, బెంచీలు, చెరువులో వర్షపు నీరు ఎక్కువైనప్పుడు నీరు సాఫీగా వెళ్ళేందుకు ఇంటర్ కనెక్షన్ పైపులైన్ పనులు వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులను వీలైనం త త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు మంగతాయారు, ప్రశాంతి, ఈఈ కృష్ణచైతన్య, డీఈఈ భానుచందర్, బాలాజీ, డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లు పుప్పాల భాస్కర్, రుద్ర ఆశోక్, శ్రీకాంత్, మారయ్య, వేణుయాదవ్, గణేష్, నాగేష్, మహేష్, రహ్మాన్ పాల్గొన్నారు.

వన మహోత్సవంలో మొక్కలు నాటిన మేయర్

నిజాంపేట్, ఆగష్టు 10 ప్రభాతవార్త: స్వతంత్ర భారత వజ్రోత్స వాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్‌లో 'వన మహోత్స వం'లో భాగంగా బుధవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి మొక్కలను నాటారు. మొక్కలు నాటిన వారిలో కార్పొరేటర్లు కాసాని శిరీష, విజయలక్ష్మీ, గాజుల సుజాత, కొలన్ గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నాగరాజు యాదవ్, సాంబశివారెడ్డి, జహంగీర్, డివిజన్ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలను నాటిన బాచుపల్లి పోలీసులు.. స్వతంత్ర భారత వజ్రమహోత్సవ వేడుకల్లో భాగంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బాచుపల్లి పోలీసులు నూతన పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మొక్కలను నాటారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ఎం.వెంకట్ రాములు గౌడ్,గోపీగౌడ్

చార్మినార్,ఆగష్టు 10 ప్రభాతవార్త : టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ఎం.వెంకటరాములు గౌడ్, ఎం.గోపీగౌడ్‌తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు మంత్రి తలసాని శ్రీనివాప్ యాదవ్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలోనే పాతబస్తీ అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించిందని తెలిపారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులు కేశవ్ ప్రసాద్, అజయ్ యాదవ్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొక్కలు పెంచడమంటే ఆహ్లాదాన్ని పంచడమే

బేగంపేట ఆగస్టు 10, ప్రభాతవార్త: మొక్కలు పెంచడమంటే ఆహ్లాదాన్ని పంచడమేనని బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీలో కార్పోరేటర్ మహేశ్వరి, సీనియర్ టీఆర్ఎస్ నాయకురాలు కాంచన ముదిరాజ్‌తో కల్సి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్థానికులకు జాతీయ జెండాలను అందజేసారు.

పాఠశాలలో క్రమశిక్షణ మండలి ఎన్నిక

క్రమశిక్షణ మండలిలో ఎన్నికైన విద్యార్థులతో ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్

జీడిమెట్ల, ఆగష్టు 10 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియో జకవర్గం నుబ్రాష్ నగర్ డివిజన్ పరిధి అవ్వంరావ కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్లో బుధవారం క్రమశిక్షణ మండలి ఎన్నికలకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రమశిక్షణ మండలి ఎన్నికల్లో 7,8,9 తరగతుల విద్యార్థులు పాల్గొని ఓటు వేసి గెలిపించిన క్రమశిక్షణ మండలికి షోల్డర్ పాస్స్ బ్యాన్‌లు అందజేశారు. అనంతరం ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే లీడర్‌షిప్ క్వాలిటీస్ క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను, సంస్కారం, వినయం అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ విద్యా సంస్థల చైర్మన్ కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ రవిచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి : జ్ఞానేశ్వర్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో వీఆర్ఏల దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి, ఆగస్టు 10 ప్రభాతవార్త : వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బొర్ర జ్ఞానేశ్వర్ ముది రాజ్ పేర్కొన్నారు. బుధవారం కాళీమం దిర్ వద్ద వీఆర్ఏలు చేపట్టిన ధర్నాకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ పాలనతో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులంతా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ హక్కులను సాధించుకునేం దుకు ఉద్యమిస్తున్న ఉద్యోగుల పట్ల సీఎం కేసీఆర్ ఉక్కుపాదం మోపుతున్నార న్నారు. ఏ ఉద్యమాలతో తెలంగాణ రాష్ట్రంను సాధించుకున్నామో ఆ ఉద్యమాలను చేయకూడదని సీఎం కేసీఆర్ ఏకంగా హైదరాబాద్‌లో ధర్నాచౌక్‌ను ఎత్తివేయడం సిగ్గుచేటన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకునేందుకు ఆర్టీసి ఉద్యోగులు ఆందోళన చేస్తే వారిని అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించి, పలువురి మరణానికి కారణమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత ముంగి జైపాల్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డినాయకులు పాల్గొన్నారు.

వృత్తి ధర్మాన్ని కాపాడుతూ సమాజానికి ఆదర్శంగా నిలబడాలి

జూనియర్ సివిల్ జడ్జితరుణికి పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న విసి ప్రొ. రవీందర్ యాదవ్

తార్నాక, ఆగస్టు 10 ప్రభాతవార్త: ఇటివల (ఆలూరు ఏపి) జూనియర్ సివిల్ జడ్జి గా నియమితులైన తరుణి వేముగంటి, ఆమె తండ్రి ఓ.యూ అకాడమీ సూపరింటెండెంట్ రఘూరామా రావులకు ఓ.యూలో ఘనసన్మానం చేశారు. ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ తధితరులు వారికి పుష్పగుచ్చాన్ని అందించి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొ. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పిల్లలు బాగా చదువుకొని ఉన్నతమైన స్థాయిలో ఉండి అటు వృత్తి ధర్మాన్ని కాపాడుతూ సమాజానికి ఉపయోగపడేలా ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. విద్య ఎప్పటికి తరగని ఆస్తి అని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్‌జీఓస్ అధ్యక్షుడు బి. జ్ఞానేశ్వర్‌ను వారు అభినందలను చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీఓస్, టెక్నికల్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగారాజారావు, రవి, విజయ్‌కుమార్, భీమయ్య, అశోక్‌కుమార్, భూమారావు, శంకర్ నాయక్, రాకేష్, జలీల్, సరోజ, క్రిష్ణయ్య, సరోజ, రాజేశ్వర్, గోపాల్, రాజేష్ తధితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : లింగాని

అడ్డగుట్ట సమోసా గార్డెన్‌లో మొక్కలు నాటుతున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 10 ప్రభాతవార్త: పర్యా వరణ పరిరక్షణకు మొక్కలు నాటి బారీ వృక్షాలుగా ఎదిగే వరకు శ్రద్ధ తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం సమోసా గార్డెన్‌లో నిర్వహించిన హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లిం గాని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో పాటు బారీ వృక్షాలుగా ఎదిగే వరకు ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు పెండెం మనోహర్, వడ్డెర ఎల్లయ్య, పొన్నాల రాజు, నర్సింగ్, దేవయ్య, మహ్మద్, అమర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బండ్లగూడ కార్పోరేషన్‌లో ఆజాదీకా గౌరవ్ పాదయాత్ర

నార్సింగి, ఆగస్టు 10 ప్రభాతవార్త : నేటి నుంచి బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ నుంచి ఆజాదీకా గౌరవ్ పాదయాత్ర ప్రారంభిస్తున్నామని సీనియర్ కాంగ్రెస్ నేత జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఉదయం 8గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ వేడుకల్లో పాల్గొనాలని తెలిపారు. కార్పోరేషన్ పరిధిలోని అన్ని వార్డుల పరిధుల్లో పాదయాత్ర జరుగుతుందని, అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. పెద్దఎత్తున ఈ పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని తెలిపారు.

మొక్కలు నాటిన ఈస్ట్‌జోన్ డీసీసీ

మొక్కలు నాటుతున్న డీసీపీ చక్రవర్తి, ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్

తార్నాక, ఆగస్టు 10 ప్రభాతవార్త: వజ్రోత్సవాల్లో భాగంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని ఓ.యూ పోలీస్ స్టేషన్‌లో బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఓ.యూ పిఎస్ ఆవరణలో ఈస్ట్‌జోన్ డీసీసీ చక్రవర్తి గుమ్మి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. స్వాతంత్ర్య సమర యోదులను స్మరించుకోవాలసిన భాద్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఆకుల శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ ఎల్. రమేష్ నాయక్, ఎస్సైలు లక్ష్మీనారాయణ, నరేష్,శాంతికుమార్ నోవా, భార్గవి, రాజేంద్రన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ వాస్తవ చరిత్ర, సంస్కృతిని వెలుగులోకి తీసుకురావాలి : వక్తలు

తార్నాక, ఆగస్టు 10 ప్రభాతవార్త: తెలంగాణ వాస్తవ చరిత్ర, సం స్కృతిని వెలుగులోకి తీసుకురావాల్సిన అసరం ఎంతైనా ఉం దని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం ఓ.యూలోని సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ ఆధ్వర్యంలో రైటింగ్ కాంప్రెహెన్సివ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వ హించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సహకారంతో నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి సీటీఎస్ డైరెక్టర్ ప్రొ. ముసలయ్య అధ్యక్షత వహించారు. సీటీఎస్ అనుభంధ ప్రొ. చెన్న బసవయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రిసర్చ్ సెంటర్ అనుభంధ ప్రొ.అడపా సత్యనా రాయణ, డిల్లీ యూనివర్సిటీ రిటైడ్ ప్రొ. ఐ. తిరుమలి, ప్రముఖ సీనీయర్ పాత్రికేయులు టంకశాల అశోక్, చరిత్రకారుడు కెప్టెన్ ఎన్ పాండు రంగారెడ్డి,పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ చారిత్రక విశిష్టత, ప్రత్యేకత విస్మరణకు, వక్రీకరణకు గురైందన్నారు. అందుకోసం సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ ఆధ్వ ర్యంలో సమగ్ర తెలంగాణ చరిత్రను రాసేందుకు నడుం బిగించడం ప్రశంసనీయం అన్నారు. అదేవిదంగా డా. వివేక్, సంగిశెట్టి శ్రీనివాస్, ప్రొ.శ్రీనివాస్, డాక్టర్ అరుణ పరీటీ, డా. అంజయ్య, డా.కవిత మాట్లాడారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-I
III Floor, Triveni Complex, Abids, Hyderabad
OA No. 188 OF 2022

BETWEEN:
Union Bank of India
10-3-60/Block No.3, GOIE Campus
Entrenchment Road, East Marredpally
Secunderabad 500 026
(Represented by Authorised Officer)
...APPLICANT
AND
M/s Gracewell Enterprises & 2 others
...DEFENDANTS

TO:
1. M/s Gracewell Enterprises
represented by its Partners
Ms. R. Roopa Reddy & Mr. P. David Christopher
#1/13-2, 1-/13/2/1, 3rd Floor OPP: Radisson Blue Hotel Above ICICI Bank, Gachibowli - Kondapur Road
Hyderabad 500 032
2. Ms. R. Roopa Reddy
H.No.25/B-10, Laxmi Villa
Teachers Colony, East Marredpally
Hyderabad 500 026
3. Mr. P. David Christopher
Plot No.55, PMR Enclave Flat
No.101, Sneha nagar Habsiguda,
Hyderabad 500 007

Please take notice that in the above OA No.188/2022 filed against you by the Applicant for recovery of Rs.31,23,810.81 P, the Hon'ble Tribunal ordered for issue of summons by way of publication in V

ఘనంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, చైర్మన్ అనితానాయక్, జడ్పీ అశోక్ సామ్రాట్

జాతీయ జెండాను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తదితరులు

ఆజాదీ కా అమృతోత్సవ్ మొక్కలను నాటుతున్న తీగల విక్రంరెడ్డి

తిరంగా యాత్రలో రెపరెపలాడుతున్న జెండాలు

మొక్కలు నాటుతున్న నల్ల రఘుమారెడ్డి

ఉప్పల్‌లో జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న డా.మేకల శిల్పారెడ్డి తదితరులు

వేడుకల్లో జాతీయ జెండాలు ప్రదర్శిస్తున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తున్న అంజనీకుమారి తదితరులు

జెండా అందజేస్తున్న కార్పొరేటర్ అరుణ ద్విచక్ర వాహన దారుడికి జాతీయ జండా అందజేస్తున్న కార్పొరేటర్ శ్వేత

రమణారెడ్డికి జండా అందజేస్తున్న దృశ్యం

జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు

డివిజన్ పరిధిలో జాతీయ జెండాను అందిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి..

మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, డిసి మారుతీదివాకర్

ముప్వన్నెల జెండాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి తదితరులు

మొక్కలు నాటుతున్న డిసిపి చక్రవర్తి, కార్పొరేటర్ శ్వేత, ఎస్‌హెచ్‌ఓ సుబ్బరామిరెడ్డి

మలక్‌పేట, సరూర్‌నగర్, సైదాబాద్, వనస్థలిపురం, హయత్‌నగర్, నేరెడ్‌మెట్, ఎల్.బి.నగర్, ఉప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త : స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో జాతీయ సమైక్యతను వెలుగెత్తి చాటాలని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అజంపుర ఎస్‌బిహెచ్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో హోంమంత్రి, మలక్‌పేట నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీ, తూర్పు మండల డిసిపి చక్రవర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనితానాయక్, జడ్పీ అశోక్ సామ్రాట్ తదితరులతో కలిసి మొక్కలు నాటి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో వజ్రోత్సవ వేడుకలను నిర్వహించాలన్నారు. ఈ వేడుకలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమలోఓ ఎస్‌జిఎస్ దామోదర్, డిసి జయంత్, ఎసిపి దేవేందర్, ఇన్‌స్పెక్టర్ సతీష్, వైస్‌ఛైర్మన్ భూమేష్, డైరెక్టర్లు లలిత, అభిషేకం, సల్మాన్, రాముయాదవ్, ఎజాస్, మహేష్‌కుమార్, బాబురావు, లాయఖ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో... ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సిఎస్సీ కోర్టు సూపరింటెండెంట్ పివిపి అంజనీకుమారి పేర్కొన్నారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి విద్యార్థులకు వివరించి వారి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. సమరయోధుల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని గెలుపొందిన వారికి ఆగస్టు 15న బహుమతులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణస్వామి, గొట్రు నాగబాబు, వేణుగోపాల్, గోపాల్‌గౌడ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

మూసారాంబాగ్ డివిజన్‌లో... ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ చేస్తున్నామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాలను పంపిణీ చేసారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యంవచ్చి 75 సంవత్సరాల సందర్భంగా ప్రతిఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ భక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్ రమేష్, ఎస్ఐ సుభాష్, నాయకులు దేవేందర్, దినేష్, శ్రీకాంత్‌యాదవ్, సురేష్, మల్లేష్, సిబ్బంది ముజీబ్, గణేష్, సుభాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నందిహిల్స్‌లో... ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లో హరితహారం, జాతీయ జెండాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా 9వ డివిజన్‌లోని నందిహిల్స్‌లో కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌లు కాలనీలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక ప్రజలకు త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, సంక్షేమ సంఘాల నాయకులు హన్మంత్‌రెడ్డి, విజయకుమార్, నర్సిరెడ్డిలతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

ఐఎస్‌సదన్‌లో... స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్‌లోని పార్కులో, వినాయకుడి గుడి ఆవరణలోని పార్కులో ఈస్ట్ జోన్ డిసిపి జి.చక్రవర్తి, మలక్‌పేట ఎసిపి ఎన్.వెంకటరమణ, సైదాబాద్ ఎస్‌హెచ్‌ఓ కె.సుబ్బరామిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డిలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేస్తూ వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జండాను ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిసి మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్‌లో... సైదాబాద్ డివిజన్‌లో బిజెపి మహిళా విభాగం ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, భాగ్యనగర్‌జిల్లా బిజెపి అద్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగర మాజీడిప్యూటీ మేయర్ సుభాష్ చ ందర్జీ, భాగ్యనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దశరథ లక్ష్మి, అధ్యక్షురాలు డి.సంధ్య, ఎన్.వనజ, కె.విజయ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో... స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా చంపాపేటలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముదుపు రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు నల్ల రఘుమారెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు రోజా రెడ్డి, ఉమా మహేశ్వర్‌రావు, గోకుల్ సరోజ, మురళి నరేష్, గౌరిదేవి, మల్లేష్‌గౌడ్, గోపాల్‌ముదిరాజ్, సత్య ప్రకాష్, ప్రభాకర్, లక్ష్మి, నాగమణి, రజని, మాధవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో... ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని ఎస్‌కెడినగర్‌లో కారొ ప్రేటర్ మొద్దు లచ్చిరెడ్డి, డిసి మారుతీదివాకర్‌లు 75 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి మనుగడకు, కలుషితం లేని వాతావరణంకోసం తమ ఇంటి ముందు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు.

హయత్‌నగర్ డివిజన్‌లో... స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హయత్‌నగర్ డివిజన్ రాఘవేంద్రకాలనీ, ద్వారకామయినగర్‌లో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు త్యాగం ఎంతో మంది సమరయోధులను స్మరించుకుంటూ సంబురాలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘీ అశోక్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరెడ్‌మెట్ డివిజన్‌లో.. స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో జాతీయ జెండాను పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద సంఖ్యలో జాతీయ జెండాలను పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి భారతదేశ ఖ్యాతిని, ఔన్నత్యాన్ని ప్రపంచమంతా గర్వించేలా ప్రతి ఒక్కరు తమ కర్తవ్యంగా భావించాలన్నారు. అదే విధంగా నేరెడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ ప్రకృతి విహార్ కాలనీలో ఎమ్మెల్యే హన్మంత్‌రావు సూచనల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మున్సిపల్ అధికారులతో కలసి మొక్కలను నాటారు.

నేరెడ్‌మెట్ పోలిస్టేషన్‌లో... ఆజాదీగా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా బుధవారం నేరెడ్‌మెట్ పోలిస్టేషన్ పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటినట్లు సీఐ నరిసంహ్మ స్వామి పేర్కొన్నారు. ప్రతి మొక్క చెట్టులా ఎదిగేంత వరకు బాధ్యతగా మొక్కను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, మహిళా కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

వినాయక్‌నగర్ డివిజన్‌లో... ఆజాది అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రధాని మోదీ హర్ ఘర్ తిరంగ అనే కార్యక్రమానికి పిలుపునివ్వడంతో వినాయక్‌నగర్ డివిజన్‌లో జాతీయ జెండాల పంపిణీ చేయడం జరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ ఖ్యాతిని పెంచేలా కర్తవ్యం నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గంలో... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న అజాది కా అమృత మహోత్సవ్, స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా బుధవా రం పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఉప్పల్ బాలాజీ ఎన్‌క్లేవ్ లో స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం కాలనీ పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ బన్నాల గీత, జోనల్ కమిషనర్ పంకజ, డిసి అరుణకుమారి, ఇంజనీర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల ప్రాణత్యాగంతో స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8వ తేది నుంచి 22 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పల్ డివిజన్‌లో కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ శ్రీరామకాలనీలో ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ చేపట్టారు. ప్రతిఒక్కరు జాతీయ జెండాలు ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ వసంత, కవిత, సోము బాలమణి, బి.సత్తిరెడ్డి, లక్ష్మణ్, రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, అల్వాల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రామంతాపూర్‌లో అజాధికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన ఘర్, ఘర్ కా తిరంగా కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, నాయకులు ఎం.జగదీష్, తాళ్ల బాలకృష్ణ, కుమారస్వామి, నారాయణదాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ విజయపురికాలనీలో బిజెపి మహిళా మోర్చ అర్బన్ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో తిరిగి బిజెపి అధికారంలోకి రావడంఖాయమన్నారు.

సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో... ఆజాదీ కా అమృతోత్సవ్ పేరిట భారతదేశ చరిత్రను విశ్వవ్యాప్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందుకు సాగుతున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేర్కొన్నారు. ఆజాదీ కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం దిల్‌సుఖ్‌నగర్ నుంచి వనస్థలిపురం వరకు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పవన్‌కుమార్ నేతృత్వంలో 75 మీటర్ల భారీ జాతీయ జెండాతో తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరుడిలో దేశ భక్తిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొంటూ దేశ కీర్తిని, సమైక్యతను, సమగ్రతను దశ దిశలా చాటాలన్నారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతీ ఒక్క ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశ భక్తిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఖాదీబోర్డు సబ్యులు పేరాల శేఖర్‌జీ, నాయకులు అందెల శ్రీరాములుయాదవ్, కళ్లెం రవీందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు నరసింహగుప్తా, రాధాధీరజ్ రెడ్డి, కొప్పుల నరసింహరెడ్డి, పవన్‌కుమార్, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, ఆకుల శ్రీవాణిఅంజన్, మొద్దు లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు దాసరి జయప్రకాష్, ఎలిమినేటి జంగారెడ్డి, కొత్త రవీందర్‌రెడ్డి, వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలి: అందెల శ్రీరాములు

బిజెపిలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్ తదదితరులు

సరూర్‌నగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ కోరారు. బుధవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ గాంధీనగర్‌కు చెందిన పలువురు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ బిజెపి నాయకులు నాదర్‌గుల్‌లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందెల పార్టీలో చేరినవారికి కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోడి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగాపేరిట మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణపతాకం ఎగురాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా కో-కన్వీనర్ నడికుడ యాదగిరి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, మహిళామోర్చా అధ్యక్షురాలు మమతా ఆనంద్, పలువురు బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి చేరిన బిజెపి నేత

వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన నాగేశ్

సరూర్‌నగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 13వ డివిజన్ బాలాజీనగర్‌కు చెందిన సీనియర్ బిజెపి నాయకుడు, రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు మంజుల నాగేశ్ బుధవారం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ నేనావత్ బాలు నాయక్‌ల సమక్షంలో ఆయన తనఅనుచరులతో కలిసి కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా నాగేశ్‌కు కాంగ్రెస్ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గట్టు బాలకృష్ణ, పన్నాల రాజేందర్, గొరిగె శ్రీశైలం, టేకుల సుధాకర్‌రెడ్డి, నర్సింహానాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ హయగ్రీవ గణపతి, సరస్వతి బ్రహ్మోత్సవాలు

ఉప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త : ఉప్పల్ నల్ల చెరువు సమీపంలో ఉన్న శ్రీలక్ష్మీ, హయగ్రీవ,శ్రీలక్ష్మీ గణపతి, విద్యా సరస్వతి ఆలయంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఆలయ ట్రస్ట్ చైర్మన్ సల్ల వీరారెడ్డి, సల్ల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దప్పు వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఎక్కడా లేని విధంగా ఉప్పల్‌లోని తన స్వంత భూమిలో శ్రీ లక్ష్మీ, హయగ్రీవ, శ్రీలక్ష్మీ గణపతి, విద్యా సరస్వతి ఆలయం నిర్మాణం చేసినట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలతోపాటు, వివిధ పూజ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని, ప్రతిరోజు ప్రత్యేకపూజలు,హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత : కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి

విద్యార్థులకు యూనిఫామ్స్ అందిస్తున్న కార్పొరేటర్ ఉపేందర్‌రెడ్డి

నేరెడ్‌మెట్ ఆగస్టు 10 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తుందని నేరెడ్‌మెట్‌డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని యాప్రాల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫారమ్స్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లో నైపుణ్యత సాధించి జీవితంలో మంచి స్థానానికి ఎదగాలని ఆమె విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాహెబ్‌నగర్ ఘనంగా మొహర్రం వేడుకలు

ఉత్సవాల్లో పాల్గొన్న లక్ష్మీప్రసన్న తదితరులు

వనస్థలిపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త : కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో మొహర్రం పండుగను జరుపుకుంటారని బిఎన్ రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ పేర్కొన్నారు. డివిజన్‌లోని సాహెబ్‌నగర్‌లో మంగళవారం రాత్రి జరిగి ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మహమూద్ సాబీర్‌షా, సిరాజ్ షా, అయాకీషా, వాఫేర్‌షా తదితరులు పాల్గొన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనకీర్తి కాంగ్రెస్‌దే: దేప భాస్కర్‌రెడ్డి

ఆజాదీ కా గౌరవ్ పాదయాత్రను ప్రారంభిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి తదితరులు

సరూర్‌నగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ అంబేద్కర్‌చౌరస్తావద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భాస్కర్‌రెడ్డి జాతీయ జెండా ఊపి ఆజాదీ కా గౌరవ్ కాంగ్రెస్ పాదయాత్రలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి బ్రిటిష్ పాలకులతో గాంధీ, నెహ్రూ, వల్లభాయ్ పటేల్ తదితర మహామహా నాయకులు పోరాడి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. తర్వాత కాంగ్రెస్ పాలనలో దేశంలోని లక్షలాది గ్రామాలకు విద్యుత్ సరఫరా, రోడ్డు సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేశారని వివరించారు. అయితే బిజెపి ఎనిమిదేళ్ళ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ నాశనమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, కాంగ్రెస్ నాయకులు బండిరాళ్ళ రాజు, దాసరి యాదయ్య, శ్రీకాంత్, కుమార్, అంజన్, వెంకటేశ్, ప్యాట నర్సింహ, రాజేందర్, రవికుమార్ యాదవ్, శంకర్, బాలకృష్ణ, స్వామి నాయక్, సిద్ధుచారి, నళ్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, చిక్కుళ్ళ శివప్రసాద్, గణేష్ గుప్త, నాయకురాళ్ళు ఎర్రబెల్లి అరుణ, రేణుక, సుష్మిత, భాగ్య, విమల, శారద, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందిస్తే గుర్తింపు వస్తుంది : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

లక్ష్మీ హెల్త్ కేర్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త : పేద, మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలుండాలని అప్పుడే మెరుగైన గుర్తింపు వస్తుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోగల లక్ష్మీ హెల్త్ కేర్ ఆసుపత్రి నూతన భవనాన్ని ఎల్‌బినగర్ టిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40సంవత్సరాలుగా వనస్థలిపురంలో తక్కువ ఫీజులతో లక్ష్మీ హెల్త్ కేర్ వైద్య సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు లక్ష్మి,శ్వేత, వంశీ, సుజన, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, సుమన్, దిల